RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక : 42 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | ఆదివారం 11-01-2026 | పేజీలు -8 | వెల: రూ. 05.00



## వారికి ఇష్టమున్నా లేకున్నా స్వాధీనమే

- గ్రీన్‌ల్యాండ్‌పై ట్రంప్
- లేకుంటే రష్యా లేదా చైనా దానిని ఆక్రమిస్తాయని వ్యాఖ్య

వాషింగ్టన్

గ్రీన్‌ల్యాండ్‌కు ఇష్టమున్నా లేకున్నా దానిపై ఏదో ఒక చర్య తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా ఆ పని చేయకపోతే రష్యా లేదా చైనా గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమించుకుంటాయని చెప్పారు. ఆ దేశాలు పొరుగువారిగా ఉండడం తనకు ఇష్టం లేదని తెలిపారు. శ్వేతసౌధంలో శుక్రవారం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, చమురు ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమైన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను డెన్మార్క్‌కు పెద్ద అభిమానినని, కాబట్టి సులభమైన పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నానని చెప్పారు. 'నేను ఒప్పందం కుదుర్చుకోవాలని అనుకుంటున్నాను. మీకు సులభమైన పద్ధతి తెలుసు. అయితే సులభమైన

-మిగతా 2 లో

# ఆర్థిక సాయం చేయండి

### జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం పెంచడమే లక్ష్యం

- రాష్ట్రాలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

హైదరాబాద్-జనవరి 10 అక్షర వేదం

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలంటూ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్‌లో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం-రాష్ట్రాల సమన్వయం ద్వారానే ఏ దేశమైనా పురోగమిస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను

-మిగతా 2 లో






## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

- దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు
- బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్
- హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్

2 లో

## సరిహద్దుల్లో పాక్ డ్రోన్ స్మగ్లింగ్!

- సరిహద్దు సమీపంలో శనివారం కొన్ని ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం

2 లో





## గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తెలంగాణ

- ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ ఓ గేమ్ ఛేంజర్
- టెక్నాలజీ డిగ్రీలకే పరిమితం కావొద్దు
- దేశసేవ, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలి
- బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. టెక్నాలజీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, దేశసేవకు, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలని సూచించారు. శనివారం బిట్స్ పిలానీ-హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన 'బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ -2026'లో మంత్రి మాట్లాడారు. ఇతర దేశాల్లో ప్రయివేటు గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తే, భారత్ మాత్రం ఆధార్, యూపీఐ వంటి 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల ద్వారా ప్రపంచానికి దిక్సూచిగా నిలుస్తోందన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డేటా పరిశోధనలకు గొప్ప

-మిగతా 2 లో

## రేపు నింగిలోకి 'అన్వేష్ ఉపగ్రహం

- పిఎస్ఎల్‌విసి 62 ప్రయోగానికి సర్వం సిద్ధం
- నేడు కౌంట్ డౌన్

సూళ్లూరుపేట -జనవరి 10 అక్షర వేదం

గత నెల డిసెంబర్‌లో ఎల్‌విఎం3బిఎం6 భారీ ప్రయోగం విజయం తర్వాత మరో విజయానికి ఇస్రో సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి పిఎస్ఎల్‌విసి 62 రాకెట్ ద్వారా జనవరి 12న ఉదయం 10 గంటల 17 నిమిషాలకు అన్వేష్ (ఇఒఎస్‌బిఎన్1) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనుంది. దీంతో పాటు మరో 15 వాణిజ్య ప్రయోగాలను ఉపగ్రహాలను రోదసిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 10గంటల 17 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది 24 గంటల పాటు

-మిగతా 2 లో






## ప్రజారోగ్య సంరక్షణకు ప్రాధాన్యమిస్తున్నాం

- నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయరహస్యం
- ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ -జనవరి 10 అక్షర వేదం

'నేను డాక్టర్‌ను కాదు.. కానీ, సోషల్ డాక్టర్‌ను. తెలంగాణలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. హైదరాబాద్ లో ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్ జరగడం సంతోషం. ఆగేయాసియా దేశాల నుంచి 500 మందికిపైగా వచ్చిన యువ కార్డియాలజిస్టులందరికీ స్వాగతం. మీరంతా సక్సెస్ ఫుల్ కార్డియాలజిస్టులు. అయినా, మీ నాలెడ్జ్‌ని ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఇక్కడకొచ్చారు.

-మిగతా 2 లో




## మేం అమ్మకానికి లేం

- అమెరికా హెచ్చరికలకు బెదరం:
- యూఎస్ చెల్లింపు ఆఫర్‌లను తిరస్కరించిన గ్రీన్‌ల్యాండ్ చట్టసభ

గ్రీన్‌ల్యాండ్

గ్రీన్‌ల్యాండ్ ద్వీపంపై ట్రంప్ హెచ్చరికలతో ఆ దేశంలోని పార్టీలు, ప్రజలు తిరస్కరిస్తున్నారు. వూ ఆర్ నాట్ ఫర్ సేల్ (మేం అమ్మకానికి లేం) అంటూ ప్లకార్డులు, బ్యానర్లతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌లో డెన్మార్క్ నుంచి స్వాతంత్ర్యం గురించి చాలా కాలంగా చర్చ జరుగుతుండగా, మరోవైపు యూఎస్‌లో చేరడానికి తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నాయి. ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్‌ల కింద విస్తరించిన యుఎస్ సహకారానికి తాము సిద్ధంగా ఉన్నామని సూచించారు, కానీ ద్వీపం అమ్మకానికి లేదని పట్టు బడుతున్నారు. యూఎస్ చెల్లింపు ఆఫర్‌లను గ్రీన్‌ల్యాండ్ చట్టసభ సభ్యులు కూడా తోసిపుచ్చారు. డబ్బు కంటే గౌరవాన్ని నొక్కి చెప్పారు "మేం అమెరికన్లుగా ఉండాలనుకోవడం లేదు. అలాగే డేన్స్‌గా ఉండాలను కోవడం లేదు. గ్రీన్‌ల్యాండ్ వాసులుగా ఉండాలనుకుంటున్నాము" అని ప్రకటన పేర్కొంది, ద్వీపం యొక్క స్థితి గురించి నిర్ణయాలు దాని ప్రజలపై మాత్రమే ఆధారపడి ఉన్నాయని నొక్కి చెప్పింది

-మిగతా 2 లో

# ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### మున్సిపాలిటీని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- రెవెన్యూ, హౌసింగ్ శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాంధీ చౌక్/ఖమ్మం -జనవరి 10 అక్షర వేదం

పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బారుగూడెంలో రూ. 24.27 లక్షలతో, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలతో, నాయుడుపేటలో రూ. 44.50 లక్షలతో, నడిమితండాలో రూ. 77.10 లక్షలతో, జలగం నగర్‌లో రూ. 29.30 లక్షలతో, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే, నాయుడు పేటలో రూ. 26.30 లక్షలతో చేపట్టిన

-మిగతా 2 లో





## నీటి కోట్లాలతో నష్టపోయేది తెలుగు ప్రజలే

- తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పు ఎలా..?
- మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షం : ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి:-జనవరి 10 అక్షర వేదం

నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ

-మిగతా 2 లో



## వారికి ఇష్టమున్నా లేకున్నా స్వాధీనమే

మొదటి తరువాయి



పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకోలేకపోతే కఠినమైన పద్ధతిలో ఆ పని పూర్తి చేస్తాం' అని అన్నారు. కాగా రుబియోతో చర్చలు జరిపే విషయంలో చొరవ చూపుతామని గ్రీన్‌లాండ్ విదేశాంగ మంత్రి వివియన్ మాజ్‌ఫెల్డ్ చెప్పారు. 'మాకు మేముగా అమెరికాతో చర్చలు జరిపితే తప్పేముంది? డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ దేశాలకు ఉమ్మడి విలువలు, విధానాలు ఉన్నాయి. వాటికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి' అని ఆమె తెలిపారు. డెన్మార్క్ విదేశాంగ మంత్రి లేకుండానే అమెరికాతో చర్చలు జరుపుతారా అని విలేకరులు ప్రశ్నించగా దానిపై మాట్లాడేందుకు ఆమె నిరాకరించారు. ఉమ్మడిగానే చర్చలు జరుగుతాయని అన్నారు. 'రాజ్య హోదా కోసం గ్రీన్‌ల్యాండ్ ప్రయత్నిస్తోంది. అందు కోసం సొంత విదేశాంగ విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉంది. కానీ ఇంకా దానిని రూపొందిం చుకోలేదు. అప్పటి వరకూ కొన్ని చట్టాలను అనుసరించాల్సి ఉంటుంది' అని వివరించారు.

## గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తెలంగాణ

మొదటి తరువాయి

ఊతమిస్తోందని చెప్పారు.

త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ' గేమ్ ఛేంజర్‌గా మారి, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలవబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో 'ఇంటెలిజెన్స్ కంటే 'కో-ఆర్డినేషన్లు అత్యంత ఖరీదైనవిగా మారిపోయాయన్నారు. ఏఐ వినియోగంలో డేటా ప్రైవసీ, ఎథిక్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగా ఆర్ అండ్ డీపై దృష్టి సారించాలని టెక్ కంపెనీలను కోరారు. ఒకప్పుడు స్కేల్, స్పీడ్, వాల్యూయేషన్ ప్రాతిపదికన కంపెనీల సక్సెస్ రేట్ ఉండేదనీ, ఇప్పుడు ఆర్కిటెక్చర్, డేటా ఓనర్‌షిప్, డెసిషన్ స్పీడ్ వంటి అంశాలపైనే వాటి మనుగడ ఆధారపడి ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో కేవలం కోడింగ్ తెలిసిన వారి కంటే, సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించగల క్రియేటివ్ థింకర్స్‌కే మార్కెట్‌లో ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. 'ఏఐ' ఫలితాలు కేవలం నగరాలకే పరిమితం కాకూడదని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని గ్రామీణ సమస్యలకు పరిష్కారం చూపేలా పరిశోధనలు జరగాలన్నారు. అప్పుడే టెక్నాలజీ ఫలాలు సామాన్యులకు కూడా అందుతాయని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్‌లో భాగస్వామ్యం కావాలని బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను, యాజమాన్యాన్ని ఆయన ఆహ్వానించారు. ఏఐ, ఇన్నోవేషన్, అకాడమిక్ రీసెర్చ్ వంటి అంశాల్లో బిట్స్ పిలానీతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ చైర్‌పర్సన్ ప్రేమ్‌జైన్, మ్యాప్ మై ఇండియా ఫౌండర్ అండ్ చైర్మెన్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 చైర్‌పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు

## సరిహద్దుల్లో పాక్ డ్రోన్ స్మగ్లింగ్!

సరిహద్దు సమీపంలో శనివారం కొన్ని ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం



న్యూఢిల్లీ,

జనవరి 26న గణతంత్ర దినోత్సవానికి ముందు జమ్మూలో హింస చెలరేగవచ్చని వార్తలు వచ్చిన నేపథ్యంలో సంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో శనివారం కొన్ని ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. వీటిని పాకిస్థానీ డ్రోన్ చేరవేసి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిన తరుణంలో ఆయుధాల స్వాధీనం జరిగింది.

## మేం అమ్మకానికి లేం

మొదటి తరువాయి

. గ్రీన్ ల్యాండ్ పట్ల తిరస్కార వైఖరిగా వారు వర్ణించిన దానిని ముగించాలని పార్టీలు వాషింగ్టన్‌ను కోరాయి. ''గ్రీన్‌ల్యాండ్ భవిష్య త్తును గ్రీన్‌ల్యాండ్‌వాసులే నిర్ణయించుకోవాలి'' అని వారు పేర్కొన్నారు.




## ఆర్థిక సాయం చేయండి

మొదటి తరువాయి

భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ అని చెప్పారు. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుందన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ఆయన అభినందించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తాము తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ఆవిష్కరించామని గుర్తు చేశారు. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుంచి 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నామని వివరించారు. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు.




**సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి**

ప్రస్తుతం సెస్‌లు, సర్‌చార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరిందని భట్టి విక్రమార్క అన్నారు. దీనివల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫారసు చేసినప్పటికీ రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోందని చెప్పారు. దాదాపు రూ1.55 లక్షల కోట్ల సర్‌చార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలనీ, లేదంటే వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కోరారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులివ్వాలని సూచించారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటును ప్రకటించాలని కోరారు. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45 వేల కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలని అన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో తమ అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

## ప్రజారోగ్య సంరక్షణకు ప్రాధాన్యమిస్తున్నాం

మొదటి తరువాయి

నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యం. కొత్త విషయాలను తెలుసుకోవడం, నైపుణ్యాన్ని పెంచుకోవడం మానేస్తే కెరీర్‌కు ముగింపు పలికినట్లే' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హోటల్ హెచ్ఐసీసీలో ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్‌లో సీఎం పాల్గొని మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్ హైదరాబాద్ లో జరగడం ఎంతో గర్వకారణమన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాలలో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న తీరును వివరించారు. డాక్టర్లు సమాజంలో ఒక ప్రత్యేక గ్రూపునకు చెందినవారనీ, ప్రాణాలు కాపాడుతారని మేం బలంగా నమ్ముతామని చెప్పారు. మనుషుల పట్ల, సమాజం పట్ల బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని డాక్టర్లకు సూచించారు. ప్రజల ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వ పాలసీని మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. విజ్ఞానం, సాంకేతికత ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తున్నాయనీ, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతికతలతో ఆరోగ్య సంరక్షణ హై టెక్నాలజీతో ముడిపడి ముందుకెళ్తున్నదని చెప్పారు. ఈ మధ్య కాలంలో గుండె జబ్బులతో చాలా మంది చనిపోతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఆర్ ద్వారా చాలా మంది ప్రాణాలను కాపాడొచ్చనీ, దానిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో మనమందరం భాగస్వాములం అవుదామన్నారు. ఆరోగ్య సంరక్షణలో మన దేశం వరల్డ్ బెస్ట్ అవ్వాలనీ, ప్రతి ఒక్కరూ ఉత్తమ వైద్యుడుగా ఎదిగేందుకు ప్రయత్నించాలని ఆకాంక్షంచారు.

## ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

మొదటి తరువాయి

కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద రూ.7.40 లక్షలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, రూ.24.30 లక్షలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకూ మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. రాబోయే మూడు విడతల్లో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. ఇండ్ల లబ్దిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటులో ఉన్నా పారదర్శకంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఏదులపురం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఏడాదిలో మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హరినాథ్ బాబు, ఆర్అండ్‌డీ ఎస్ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొట్లాలతో నష్టపోయేది తెలుగు ప్రజలే

మొదటి తరువాయి

ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే రెండేండ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిం దన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచం లోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

## రేపు నింగిలోకి 'అన్వేష్ ఉపగ్రహం

మొదటి తరువాయి

కొనసాగిన అనంతరం సోమవారం పిఎస్ఎల్వి బిసి 62 రాకెట్ నింగిలోకి ప్రయోగిస్తారు. శ్రీహరికోటలోని ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనం (పిఐఎఫ్)లో రాకెట్ అనుసంధానం కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ ప్రయోగంలో 1,485 కేజీల బరువు ఉన్న అన్వేష్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇది అత్యంత కీలకమైన ఉపగ్రహం. ఇప్పటివరకు భారత రక్షణ వ్యవస్థకు మూడో నేత్రంలా పనిచేసే భూ పరిశీలన ఉపగ్రహాలను అనేకం ఇస్రో అంతరిక్షంలోకి పంపింది. భూ పరిశీలన చేసిన తర్వాత సమాచారాన్ని భూమికి చేరవేసే ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని ఈ ఉపగ్రహానికి అన్వేష్ అనే నామకరణం చేశారు. ఈ ఉపగ్రహం సైనిక అవసరాల నిఘా నిమిత్తం భూమికి 600 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తూ సమాచారాన్ని భూతలంలోని కంట్రోల్ సెంటర్‌కు చేరవేస్తుంది. ఈ ప్రయోగంలో స్పానిష్‌కు చెందిన స్టార్టప్ ఆర్బిటల్ పారడైజ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25 కేజీల బరువు గల క్రిస్టల్ ఇనిషియల్ డెమానిస్ట్రేటర్ (కెఐడి) క్యాప్సూల్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షంచనున్నారు.

**శ్రీవారి సేవలో ఇస్రో చైర్మన్ నారాయణన్ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 12న పిఎస్ఎల్వి-సి62 రాకెట్ ద్వారా గగనతలంలోకి పంపనున్న ఇఓఎస్-ఎన్1 విజయవంతం కావాలని ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాయకుల మండపంలో రాకెట్ నమూనాలకు, ఇస్రో చైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలకు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్‌ను పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాదిలో ఇదే మొదటి ప్రయోగమని, పిఎస్ఎల్వి సి 62 రాకెట్ ద్వారా భూ పరిశీలన కోసం ఇఓఎస్-ఎన్1 ఉపగ్రహంతో పాటూ వివిధ దేశాలకు చెందిన ఎనిమిది మైక్రో శాటిలైట్‌లను కూడా ప్రయోగిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం శ్రీచెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

- దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు
- బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్
- హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్



న్యూఢిల్లి

ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయిజస్టిస్ ఫర్ కైలాష్ అంటూ నినదిస్తున్నారు. కొంతకాలంగా హిందువులు తీవ్ర భయంతో, అభద్రతా భావంతో బతుకుతున్నట్లు తెలిపారు. బలవంతపు మత మార్పిడులు, వేధింపులు, అత్యాచారాలు వంటివి ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తమకు న్యాయం కావాలని, భద్రత కల్పించాలని కోరుతున్నారు. ఈ మేరకు పాక్ లోని మైనారిటీ హక్కుల సంస్థ చైర్మన్ శివ కచ్చి స్పందించారు. హిందువులపై దాడుల్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

# జన్ సేవా సంఘ్ రాష్ట్ర కమిటీ సమావేశం

**-భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన**

హైదరాబాద్, జనవరి 10 (అక్షర వేదం) : కొత్త, పాత కేంద్ర కమిటీలు, రక్షణ కమిటీ, స్టీరింగ్ కమిటీ, డిపార్ట్‌మెంటల్ కో-ఆర్డినేటర్ల సంయుక్త సమావేశం జన సేవా సంఘ్ ఎన్నికల ఇన్‌చార్జ్ శ్రీకాంత్ పాండే అధ్యక్షతన నిర్వహించినట్లు జన సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని ఆఫీస్ బేరర్లు తమ పురోగతి నివేదికలు భవిష్యత్తు పని యొక్క రూపురేఖలను అందించాలని అభ్యర్థించారు. సంస్థ యొక్క ప్రేరణ వి.కె.సింగ్, కొత్త కేంద్ర కమిటీలో కొత్త సభ్యులు మాత్రమే ఉంటారని, పాత కేంద్ర కమిటీ నుండి ఎవరూ మిగిలి ఉండరని పేర్కొన్నారు. అవసరమైనప్పుడు రెండు నుండి ఐదు వేల మంది వరకు సంఘటనా స్థలానికి చేరుకునేలా ఉన్నత స్థాయి, ప్రభావవంతమైన వ్యక్తులను ప్రాంతీయ అధ్యక్షులుగా నియమించాలన్నారు. క్రియాశీల సభ్యులు మాత్రమే ఉండే సమస్య పరిష్కార కమిటీకి ఇరవై ఐదు మంది ప్రభావవంతమైన వ్యక్తులను జోడించాలన్నారు. నిష్క్రియాత్మకమైన వారికి విరామం ఇవ్వాలని అన్నారు. ప్రతి నెల నిర్వహించే సమావేశాలను వినీత్ సింగ్, రాజేష్ శర్మ ఐటీ సెల్‌ను పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రభావవంతమైన వ్యక్తులను దానిలోకి అనుసంధానిస్తారని తెలిపారు. అవసరమైన ఏ సభ్యునికైనా సహాయం చేయడానికి వారు మైగ్రెంట్ కమిషన్, ముఖ్యమంత్రి సహాయ నిధి గురించి పూర్తి సమాచారాన్ని కూడా అందిస్తారని చెప్పారు. సంస్థ యొక్క ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవడానికి స్టీరింగ్ కమిటీ స్వతంత్రంగా ఉంటుందన్నారు. అన్ని కమిటీలు వారి స్వంత విభాగాలను నిర్వహించడానికి స్వతంత్రంగా ఉంటాయని తెలిపారు. సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు ఆర్.పి.సింగ్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, నెక్లెస్ రోడ్‌లో శాశ్వత ఘాట్ నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. సంస్థ పాలక కమిటీ కన్వీనర్ డి.డి.తివారీ పాలక కమిటీ అన్ని కమిటీలను పర్యవేక్షిస్తుందని, నెలవారీగా వాటిని సమీక్షిస్తుందని పేర్కొన్నారు. అన్ని కమిటీలు చిన్న లక్ష్యాలతో పనిచేయాలని ఆయన సూచించారు. సంస్థ కొత్త అధ్యక్షుడు బిశ్వజిత్ సింగ్ ప్రతి నెలా రెండు నుండి మూడు ప్రాంతాలను సందర్శించి, ఆ ప్రాంతాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కొత్త ప్రధాన కార్యదర్శి ప్రకాష్ చౌదరి సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి అన్ని సీనియర్ సభ్యుల నుండి మార్గదర్శకత్వం తీసుకుంటానని పేర్కొన్నారు. సమస్య పరిష్కార కమిటీ కన్వీనర్ పరమానంద్ శర్మ కమిటీని సమర్థవంతంగా బలోపేతం చేస్తానని, దానిని బలోపేతం చేస్తానని, అధ్యక్ష పదవికి సమాజంలోని మేధావిని సంప్రదిస్తానని పేర్కొన్నారు. క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ పి.పి.పాండే కమిటీని నిరంతరం పర్యవేక్షిస్తానని, ఏదైనా క్రమశిక్షణా రాహిత్యంపై కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. పోషక కమిటీ కన్వీనర్ వి.డి.చౌబే, పోషక కమిటీకి వీలైనంత ఎక్కువ మంది సభ్యులను జోడిస్తానని పేర్కొన్నారు. మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ సురేష్ పండిట్ మెదక్ జిల్లాను బలోపేతం చేస్తానని, వీలైనంత ఎక్కువ మంది సభ్యులను చేర్చుతానని, త్వరలో స్థానిక శాఖను ప్రారంభిస్తానని పేర్కొన్నారు. హైదరాబాద్ క్లబ్ కమిటీ ఏర్పడిన వెంటనే వారు పని ప్రారంభిస్తారని సంస్థ సీనియర్ సభ్యుడు ఎల్.ఎం.చౌదరి పేర్కొన్నారు. సంస్థ సీనియర్ సభ్యుడు కె.డి.చౌబే స్వాతంత్ర్యం ముఖ్యమని, కానీ మనం అన్ని కమిటీలను నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. సంస్థ సీనియర్ సభ్యుడు మొహమ్మద్ మునావర్ కొత్త కేంద్ర కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త కేంద్ర కమిటీ నుండి తాను వైదొలగాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న హిందువుల కోసం అవినీతి రహిత భారతదేశం కోసం, ఆశ్రమాలలో యాచకులకు వసతి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గోవింద్ తివారీ, సుశీల్ శ్రీవాస్తవ, సీతారాం ఠాకూర్, మదన్ లాల్ రావల్, కాపీరాజ్ సింగ్, నవీన్ బిహారీ, దినేష్ చౌబే, అశోక్ కుమార్, రాజేష్ శర్మ, సుబోధ్ కుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



అక్షర వేదం, జైపూర్ జనవరి 10

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జైపూర్ పోలీసులు పేర్కొన్నారు.శనివారం స్థానిక పిఎస్ పరిధిలో వాహనదారులకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతా నియమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ హబీబ్ మాట్లాడుతూ ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాలను వివిధ పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేపట్టినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని,కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని,పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవ్వకూడదని,వాహనాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదని, శబ్ద కాలుష్యానికి కారణం కాకూడదని వాహనదారులకు సూచించారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# దళితులను దూషించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి




అక్షర వేదం, జైపూర్, జనవరి 10

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారంలో దళితులను దూషించిన వారిని అరెస్టు చేయాలని స్థానిక దళిత సంఘం నాయకులు కోరారు.శనివారం స్థానిక గ్రామాని చెందిన కొందరి అనుచిత వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా దళితులు పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు ముచ్చటింపులో దళితులను దూషించారని ఆరోపించారు.వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు.దళితుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, కుల వివక్షను వ్యతిరేకించారు.ఫిర్యాదు చేసిన వారిలో ఆసంపెల్లి మల్లేష్ , చిప్పకుర్తి వెంకన్న ,లింగయ్య ,కిషోర్ ,శివ, సూర్య,మనోహర్ ,అభి, రాజుకుమార్ ,రాము ఉన్నారు.

# వరంగల్ గడ్డపై జరిగే ఓసి సింహగర్జన విజయవంతం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు ఏనుగు నర్సిరెడ్డి పిలుపు**



బచ్చన్నపేట జనవరి10 (అక్షర వేదం)

అగ్రవర్ణాల హక్కుల సాధన కోసం,వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఓసి సింహగర్జన'భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని జనగామ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు ఏనుగు నర్సిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగెం వెంకట్ రెడ్డి,పిలుపు నిచ్చారు.ఓసి జె.ఏ.సి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం నేడు హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.?శనివారం బచ్చన్నపేటలో రెడ్డి సంఘం కమిటీ హాల్లో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏనుగు నర్సిరెడ్డి మాట్లాడుతూ..ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల విద్యార్థులు, నిరుద్యోగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.?సభ ద్వారా ప్రభుత్వం ముందు ఉంచబోతున్న జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఓ.సి. కమిషన్లను వెంటనే ఏర్పాటు చేయాలని.?ఈ డబ్ల్యూ ఎస్ గడువు సర్టిఫికెట్ జారీ ప్రక్రియను సరళతరం చేస్తూ, దాని కాలపరిమితిని 5 ఏళ్లకు పెంచాలన్నారు. ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలని పెండింగ్‌లో ఉన్న ఈ డబ్ల్యూ ఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.?ఆదాయ పరిమితిని రూ. 8 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలన్నారు టెట్ పరీక్షలో అర్హత మార్కులను 90 నుండి 70కి తగ్గించాలని. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఓ.సి.వర్గాలకు కూడా వర్తింపజేయాలని? 'చలో వరంగల్లకు తరలిరావాలన్నారు ఈ సింహగర్జన సభకు సమస్త ఓ.సి.సామాజిక వర్గాల ప్రజలు,మేధావులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి 'చలో వరంగల్ల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏనుగు నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వేమల్ల నర్సిరెడ్డి,నర్ర యకం రెడ్డి,రెడ్డి సంఘం జిల్లాయూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి,వైశ్య సంఘం నాయకులు కొత్తపల్లి రాజయ్య, పులిగిళ్ల కనుకయ్య,చిమ్ముల సుధాకర్ రెడ్డి, దొంతుల రాజు,నర్ర కర్ణాకర్ రెడ్డి, చిరుపురం రాజేశం, పడిగెల కర్ణాకర్,వడ్డేపల్లి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో 13వ వార్షికోత్సవ వేడుకలు

**- ఈ వేడుకలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందర్నీ ముగ్ధులను చేశారు**







అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి; బోడుప్పల్,జనవరి 10,

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలో యుఫోరియా 2026 పేరుతో నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ శాస్త్రీయ2 నృత్యకారిణి, సినీనటి ఆశ్రిత, ఐఐసిటి డైరెక్టర్ డా,, శ్రీనివాస రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి పట్టుదల హార్డ్ వర్క్ విజయానికి మూలం అని, మంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్, కలిగిన కిరణ్ ఇంటర్నేషన్ స్కూల్ లో విద్యార్థులకు చక్కని శిక్షణ ఇస్తున్నారని ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, కిరణ్ ఇంటర్నేషన్ స్కూల్ డైరెక్టర్ రితేష్ కె భూరివాలే ను కొనియాడాడు.విద్యార్థి దశలోనే పిల్లలకి మంచి నడవడిక అవసరం, ఈ స్కూల్ అలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సినీనటి ఆశ్రిత పేర్కొన్నారు.విద్యార్థుల్లో పరిశుభ్రత ఫిట్నెస్ ను కల్పిస్తూ, విద్యాలో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను, విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా కిరణ్ ఇంటర్నేషన్ స్కూల్ ముందుకెళ్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సినీనటి ఆశ్రిత తో పాటు కిరణ్ ఇంటర్నేషన్ స్కూల్ డైరెక్టర్ రితేష్ కె భూరివాలే, ప్రిన్సిపాల్ కస్తూరి, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పది సంవత్సరాల్లో ఐదు రెట్లు పెరిగిన లైట్‌హౌస్ పర్యాటకం

**-ఇండియన్ లైట్‌హౌస్ ఫెస్టివల్ 3.0లో కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడి**




హైదరాబాద్, జనవరి 10 (అక్షర వేదం) : ఇండియన్ లైట్‌హౌస్ ఫెస్టివల్ 3.0 ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ విశాఖపట్నం భారత్ సముద్ర వారసత్వానికి, తీర ప్రాంత సంస్కృతికి ప్రతీకగా ఎదిగిందని పేర్కొన్నారు. గత దశాబ్దంలో లైట్‌హౌస్ పర్యాటకం ఐదు రెట్లు పెరిగిందని ఆయన వెల్లడించారు. లైట్‌హౌస్ ఫెస్టివల్ ముగింపు సభలో మాట్లాడిన మంత్రి, ప్రజలు, సంస్కృతి, వారసత్వాన్ని పండుగలా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించామని చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు, స్థానిక హస్తకళలు, సంప్రదాయ వంటకాలు, ఫ్యాషన్ షోలు, రాత్రి లైట్ ఇల్యూమినేషన్లతో ఈ ప్రాంగణం భారత తీర సంస్కృతికి జీవంత రూపంగా మారిందని తెలిపారు. కుటుంబాలు, యువత, కళాకారులు, వ్యాపారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఈ వేడుకకు మరింత వైభవం తెచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి లైట్‌హౌస్ మ్యూజియాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్నట్లు సోనోవాల్ ప్రకటించారు. సముద్ర విద్య, వారసత్వ సంరక్షణ, పర్యాటక ప్రోత్సాహానికి కేంద్రంగా ఈ మ్యూజియం నిలవనుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 75 లైట్‌హౌస్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయగా, మరో 25 లైట్‌హౌస్‌ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని అనుకూల ప్రాంతాలను గుర్తించనున్నట్లు చెప్పారు. అస్సాంలో బ్రహ్మపుత్ర నది(జాతీయ జలమార్గం-2) వెంట బోగిబీల్, సిల్ఘాట్, పాండు, బిశ్వనాథ్‌ఘాట్‌ల వద్ద నాలుగు కొత్త లైట్‌హౌస్‌లు నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఇది అంతర్గత జలమార్గాల భద్రతను మరింత బలోపేతం చేయనుందని తెలిపారు.

## కిష్టాపూర్ లో సంక్రాంతి సందర్భంగా ఎడ్ల పందాల ఆహ్వానం



**అక్షర వేదం, జైపూర్, జనవరి 10**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్ కిష్టాపూర్ గ్రామంలో ప్రతి ఏటలాగానే ఈ సంవత్సరం కూడా చిన్న ఎడ్ల పందాలు నిర్వహించడానికి 11/01/2026 తారీకు ఆదివారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించడానికి గ్రామ ప్రజలు సన్నాహాలు చేస్తూ అందరికీ ఆహ్వానం పలుకుతూ వివరాలకు
పాగిడి తిరుపతి
Cell : 8008087488
జనగామ రమేష్
Cell : 9542307674
పాగిడి పరమేష్
Cell: 8309014323 తెలిపారు
.ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు అధికారులు అన్ని పార్టీల సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కిష్టాపూర్ గ్రామ ప్రజలు కోరుకున్నారు.

## గోదాదేవి కళ్యాణానికి రండి

**బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘుకు ఆహ్వానం**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 10:**
మెట్ పల్లి మండలం మెట్లచిట్టా పూర్ గ్రామంలో ఈనెల 12న జరిగే గోదాదేవి కల్యాణ మహొత్సవానికి హాజరు కావాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘును శనివారం మెట్లచిట్టాపూర్ గ్రామ స ర్పంచ్ సుంకెట గంగాధర్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.మెట్ పల్లి ప ట్టణంలోని బీజేపీ రాష్ట్ర నాయకు లు డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అం దజేసి కార్యక్రమానికి హాజరుకావా లని కోరారు. ఇందుకు ఆయన సా నుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కాగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సుంకెట గంగాధర్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీ నర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మెట్ల చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్ధం శేఖర్, వీడీసీ నాయకులు జ నార్ధన్, తేలు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని గోపా గౌడ సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**అక్షర వేదం/ మంథని,జనవరి10:** మంథని పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా శనివారం రోజున ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ సహకారం అందించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు.ప్రథమ బహుమతి మొలుగూరి కోమల,ద్వితీయ బహుమతి మాచిడి మంజుల,తృతీయ బహుమతి పూదరి స్వాతికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారీ మల్లేష్ యాదవ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.అలాగే మంథని గోప గౌడ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు వేగోలపు సంతోష్ గౌడ్,మంథని లక్ష్మణ్ గౌడ సంఘం పెద్దలు డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారీ మల్లేష్ యాదవ్ ను శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ పాత్రికేయ సోదరులకు విజేతలు,మంథని గౌడ సంఘం వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..

# శస్త్రచికిత్సలతో నలుగురి జీవితాలకు కేర్ హాస్పిటల్స్ వెలుగు

**-ప్రమాదాల్లో గాయపడిన చేతులు, కాళ్లకు అత్యాధునిక శస్త్రచికిత్సలు**



**హైదరాబాద్, జనవరి 10 (అక్షర వేదం) :** కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్‌లో నలుగురు రోగుల చేతులు, కాళ్లను కాపాడిన అరుదైన లింబ్ సాల్వేజ్ విజయకథలను జాతీయ రహదారి భద్రతా దినోత్సవం(11 జనవరి) పురస్కరించుకొని వెలుగులోకి తీసుకొచ్చారు. సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్స్ వైద్యుడు డా.అజయ్ కుమార్ పరుచూరి నాయకత్వంలో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న నాలుగు చేతులు, కాళ్లను ఇలిజారోవ్ లింబ్ రీకన్స్ ట్రక్షన్ విధానంతో విజయవంతంగా కాపాడినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజూ నాయర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన 33 ఏళ్ల ఎన్.నీలిమా దేవి రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్‌కు గురయ్యారని తెలిపారు. దీర్ఘకాల చికిత్స, బోన్ గ్రాఫ్టింగ్‌తో ఎముక పూర్తిగా కలిసిపోయి నీలిమా మళ్లీ స్వయంగా నడవగలిగే స్థితికి చేరుకున్నట్లు తెలిపారు. ఇంకొక కేసులో హైదరాబాద్‌కు చెందిన 52 ఏళ్ల డి.వెంకటేశ్వర రెడ్డి కదులుతున్న రైలు నుంచి పడిపోవడంతో తీవ్రంగా మట్టి, మలినాలతో నిండిన ఓపెన్ ఫ్రాక్చర్ ఏర్పడిందని, అత్యవసరంగా ఇలిజారోవ్ ఫిక్సేషన్ చేయడం ద్వారా క్రమంగా ఎముక మానిపించి శాశ్వత వికలాంగతను తప్పించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ యువకుడు పరిశ్రమ ప్రమాదంలో కాలిన గాయాలు, అనేక ఎముకల విరుగుడులతో తీవ్రంగా గాయపడ్డాడు. దశలవారీగా ఇలిజారోవ్ విధానంతో చికిత్స చేసి, ఇన్‌ఫెక్షన్‌ను నియంత్రించి, ఎముకలు కలిపి, 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్త్ పెంపు కూడా విజయవంతంగా చేయగా అతడు మళ్లీ సరిగా నడవగలిగే స్థితికి చేరుకున్నాడని తెలిపారు. నాలుగో కేసులో ఖమ్మం జిల్లా చెందిన 51 ఏళ్ల సిహెచ్.లక్ష్మణ్ బైక్ ప్రమాదంలో తీవ్రమైన ఓపెన్ ఫ్రాక్చర్‌తో పాటు రక్తనాళాలకు గాయాల పాలయ్యాడని, ఇలిజారోవ్ ఫిక్సేషన్, బోన్ గ్రాఫ్టింగ్, క్రమబద్ధమైన రిహాబిలిటేషన్‌తో చికిత్స చేసి మళ్లీ స్వతంత్రంగా నడిచేలా చేశామన్నారు.

# సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సమావేశం

**అక్షర వేదం, జైపూర్, జనవరి 10**
మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో
సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (రిజి. నెం. 7856/2001) కేంద్ర కమిటీ సమావేశం శ్రీరాంపూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 09.01.2025 తేదీన శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని సీసీసీ --ఎస్ సి ఓ ఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ఈ ఎం. తిరుమల రావు, విశిష్ట అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎమ్. శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ఉద్యోగులందరూ కలిసి గౌరవ డైరెక్టర్ (ఈ ఎం. తిరుమల రావు మీటింగ్ హాల్‌కు చేరుకున్న సమయంలో పూలవర్షం కురిపిస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి ఆయనను మీటింగ్ హాల్‌కు తీసుకువచ్చారు.ముందుగా ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ కి, అలాగే గిరిజన హక్కుల కోసం పోరాడిన సంత్ సేవలాల్ కి, కొమరం భీం కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్టీ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, వైస్ ప్రెసిడెంట్ ఆంగోత్ భాస్కరరావు, ఎస్సీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ రాజేష్, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, వివిధ ఏరియాల లైజన్ ఆఫీసర్లు, గిరిజన



ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.తదుపరి సెంట్రల్ కమిటీ సమావేశం నిర్వహించి, సింగరేణి వ్యాప్తంగా గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్ ఓ ఆర్ అంశం, అసోసియేషన్ అభిప్రాయాలు తదితర ముఖ్య అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏరియా కమిటీ సమావేశం నిర్వహించి, శ్రీరాంపూర్ ఏరియాలో గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అలాగే అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో సంఘం కేంద్ర కమిటీలో గత అనేక సంవత్సరాలుగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించిన ఎం. తిరుమల రావు డైరెక్టర్ (ఈ ఎం. తిరుమల రావు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, వారి అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం కొనసాగింపుగా, చీఫ్ గెస్ట్‌గా విచ్చేసిన గౌరవ డైరెక్టర్ (ఈ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా, అలాగే అసోసియేషన్‌లో గత 15 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో సేవలందిస్తూ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు, సెంట్రల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యుల సమక్షంలో గజమాలతో ఘనంగా సన్మానించారు.అలాగే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా సెంట్రల్ కమిటీలో ఎన్నికైన సెంట్రల్ కమిటీ సభ్యులు --- అధ్యక్షులు ధారావత్ పంతుల , జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాసం బిక్షమయ్య, వైస్ ప్రెసిడెంట్ భాస్కర రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ రాజేష్, రీజనల్ జాయింట్ సెక్రటరీ వెంకటయ్య , ట్రెజరర్ తేజావత్ వీరన్న , జాయింట్ ట్రెజరర్ సురేష్ లను ఘనంగా సన్మానించారు.అలాగే నూతనంగా ఎన్నికైన శ్రీరాంపూర్ ఏరియా లైజన్ ఆఫీసర్ రాథోడ్ గుండె రావు, భూపాలపల్లి ఏరియా లైజన్ ఆఫీసర్ శ్రీ మోహన్, మందమర్రి ఏరియా లైజన్ ఆఫీసర్ బాబు ని కూడా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.ధరావత్ రాజేష్
డిప్యూటీ జనరల్ సెక్రటరీ, సెంట్రల్ కమిటీ,బానోత్ మోహన్ శ్రీరాంపూర్ ఏరియా ప్రెసిడెంట్,రాజు నాయక్ ఏరియా సెక్రటరీ,అజ్మీరా గణేష్ ఏరియా వైస్-ప్రెసిడెంట్
డి. హుస్సేన్ నాయక్
గౌరవ అధ్యక్షులు,రాథోడ్ గుండె రావు
లైజన్ ఆఫీసర్,శ్రీరాంపూర్ ఏరియా కమిటీ
సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం
(రిజి. నెం. 7856/2001).

# ఆటో డ్రైవర్లు,కార్మికులకు ఉచిత ఇన్సూరెన్స్ పాలసీ అందిస్తా

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుం ట్ల సంజయ్ వినూత్న ఆలోచన**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 10:**
కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఆ టో డ్రైవర్ల సంక్షేమం కోసం ఉచితం గా ఇన్స్యూరెన్స్ అందిస్తానని కోరు ట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సం జయ్ ప్రకటించారు.కేటీఆర్ తరహా లో, తన స్వంత ఖర్చులతో నియో జకవర్గంలోని ఆటో డ్రైవర్లందరికీ ఇన్స్యూరెన్స్ అందిస్తామని ఈ సం దర్భంగా తెలిపారు.ఆటోలతో పా టు టాటా మ్యాజిక్‌లు, గూడ్స్ వా హనాల డ్రైవర్లకు, అలాగే షాపుల్లో పనిచేసే చిన్న కార్మికులకు కూడా ఇన్స్యూరెన్స్ కల్పిస్తామని స్పష్టం చేశారు.కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరు ట్ల, మెట్‌పల్లి మండలాలతో పాటు కోరుట్ల--మెట్‌పల్లి పట్టణాల్లో పని చేస్తున్న ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్ ఆటో డ్రైవర్లందరికీ ఇ న్స్యూరెన్స్ అందిస్తామని తెలిపా రు.అదేవిధంగా అన్ని షాపుల్లో పని చేసే కార్మికులకు, ఇతర గ్రామాల నుంచి బైక్‌లపై వచ్చి షాపుల్లో పని చేసే కార్మికులకు కూడా ఇన్స్యూ రెన్స్ వర్తింపజేస్తామని చెప్పారు. ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడు తున్న ఆటో కార్మికులకు కరీంనగ ర్‌లోని చల్మెడ హాస్పిటల్‌లో ఉచి తంగా వైద్య సేవలు అందిస్తామని, ఈ సేవలు పూర్తిగా ఫ్రీగా ఉంటాయ ని వెల్లడించారు.ఆటో కార్మికులం దరినీ ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసి, వారికి హెల్త్ కార్డులు, ఇన్స్యూరెన్స్ కార్డులు అందిస్తామని తెలిపారు. డ్రైవర్లకు ఇన్స్యూరెన్స్‌తో పాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా ప్రజల కో సం నిరంతరం పనిచేస్తున్న ప్రెస్ మి త్రులందరికీ ఉచితంగా ఆక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ అందిస్తామని ప్రక టించడం విశేషం.

# విలేఖరుల సంక్షేమమే ప్రధాన ఎజెండా

**- టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు**





**అక్షర వేదం/జగిత్యాల జనవరి 10:** విలేఖరుల సంక్షేమమే ప్రధాన ఎ జెండాగా పని చేస్తామని టియుడ బ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు అన్నారు. శని వారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడ బ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్ల బ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివా స రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ త సమావేశాల్లో చర్చించిన పలు సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉ న్నాయన్నారు. కార్యవర్గ సభ్యులం దరూ సమిష్టిగా కృషి చేసి యూ నియన్ బలోపేతానికి సహకరించా లన్నారు. జిల్లాలో ప్రతి సభ్యుడికి ఐడి కార్డులు ఇవ్వడంలో కొంత వర కు జాప్యం జరిగిందన్నారు. జిల్లా లో నూతన సభ్యత్వాలు వేగవం తంగా పూర్తి చేసిన తర్వాత ఐడి కార్డులు అందజేస్తామని వివరిం చారు.నూతన సభ్యత్వాలు మెట్ పల్లి,రాయికల్, జగిత్యాల నుండి మాత్రమే వచ్చాయని మిగతా మం డలాల నుండి కూడా అర్హత గల ప్ర తి జర్నలిస్ట్ కు సభ్యత్వం ఇప్పించే విధంగా చూడాల్సిన బాధ్యత కా ర్యవర్గ సభ్యులందరిపై ఉందని అ భిప్రాయపడ్డారు. నూతన కార్యవ ర్గం ఎన్నికై 6 నెలలు గడుస్తున్నా ఇంకా కొన్ని మండలాల్లో జర్నలిస్టు ల సమస్యలు పరిష్కరించలేకపో యామన్నారు. ఇక నుండి వారాని కిఒక మండలంలో పర్యటించి అక్క డి సమస్యలు తెలుసుకుని పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు. యూని యన్ లో ప్రాతినిత్యం లేని మండ లాల నుండి జిల్లా కమిటీలో, అను బంధ కమిటీల్లో తీసుకుని యూని యన్ ను మరింత పటిష్ట పరుస్తా మన్నారు. కొన్ని మండలాల ప్రెస్ క్లబ్ లో సమన్వయ లోపంతో చి న్నచిన్న విబేధాలు ఉన్నాయని, జిల్లా నుండి వెళ్లి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలోని జర్నలిస్టు కుటుంబ స భ్యులకోసం హెల్త్ క్యాంపును ఏ ర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అందరు సహకరిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నూతన సభ్యత్వాలు త్వర గా పూర్తి చేసుకుంటే భీమా కంపెనీ తో మాట్లాడి ప్రతి సభ్యునికి భీమా వర్తింపజేయనున్నట్టు చెప్పారు. అ లాగే గడువు ముగిసిన మండలాల ప్రెస్ క్లబ్ లకు ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. ఇతర యూనియన్ వారు మన యూనియన్ కు వస్తే వారికి సభ్యత్వం కల్పిస్తామన్నారు. అనంతరం ఎంఐఎం జిల్లా అధ్యక్షు నిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లియాఖత్ అలీ మొహాసిన్ టియు డబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యవర్గా న్ని శాలువాలతో ఘనంగా సన్మా నించి స్వీట్లు పంపిణి చేశారు. అ నంతరం మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీ సుకువెళ్లాడానికి సహకరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకువెళ్లి సిఎం ద్వారా పరిష్కా రం అయ్యేలా చూడాలని ప్రత్యేకం గా విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ సమా వేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సి ల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరి కృష్ణ, హై దర్ అలీ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కా ర్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కో రేపు రాజ్ కుమార్, కార్యవర్గ స భ్యులు మధు సుధన్, రాజేష్, ర ఘుపతి రెడ్డి, రాజిరెడ్డి, సాకేత, ప విత్ర, కాజా జమీర్ అలీ, శమ్ము గౌస్, సాజిద్, మనోజ్, నరేష్ తది తరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరాలి

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 10:** ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మెట్ పల్లి ము న్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరే యాలని, ఇందుకు ప్రతి నాయకు డు, కార్యకర్త సమిష్టిగా కృషి చే యాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపుని చ్చారు. శనివారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్షతన మున్సిపల్ ఎ న్నికల సన్నహాక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ము ఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకు లు డాక్టర్ చిట్నేని రఘు హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభా వం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యం లో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలి పించుకోబోతున్నామని పేర్కొన్నా రు.నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాం తంలో సుమారుగా 49 శాతానికి పైగా బీజేపీ ఓటు బ్యాంకు పెరగ డం శు భ పరిణామం అన్నారు. గ తంలో జరిగిన పార్లమెంట్, అసెం బ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వ చ్చే అంశమని పేర్కొన్నారు. వార్డు ల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అ భ్యర్థిని గెలిపించుకోవడానికి సాయ శక్తుల కృషి చేయాలని పిలుపుని చ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించనుం దని పేర్కొన్నారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాద గిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మీ, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుం కేట విజయ్, కుడుకల రఘు,అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘనంగా మహా అన్నదానం..**



**బచ్చన్నపేట జనవరి 10(అక్షరవేదం)** మండలంలోని కొన్నె గ్రామంలోని మినలాపురం ఉషా, హన్మంతరావు స్వగృహంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న పూజలు శనివారం నాటికి ముగిసాయి.ఐదు రోజులుగా వేదపండితులతో నిత్య పూజలు జరిగాయి.. వేదస్వస్తి,గవ్వాన్తపూజలు నిత్యనిధి, పారాయాణం, ఛండీహెూమాలు, రుద్రహెూమం,మహాపూర్ణాహుతి, అవృభృధం, మహదాశీర్వచనము, పండిత సత్కారం వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఊరంతా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం జరిగిన కళ్యాణంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్ గౌడ్,బీఆర్ఎస్ నేతలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.ప్రతీ రోజు అన్నదానాలు ,హెూమాలు నిర్వహించారు. బచ్చన్నపేట, కొన్నె, సిరిసిల్ల వంటి ప్రాంతాల నుంచి వేద పండితులు హాజరయ్యారు. ఆఖరి రోజు నిర్వహించిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల దివ్య కళ్యాణం కమనీయంగా జరిగింది.ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. పలు గ్రామాల అంగన్వాడీ టీచర్లు, మండల సూపర్వైజర్, సీసీలు,మాజీ ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నేతలు,పెద్ద ఎత్తున హాజరయ్యారు.కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు చెంద్రారెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ వేముల స్వప్నసాగర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మల్ల సిద్దిరాములు,వేణుగోపాల్, లింగంపల్లి గ్రామ సర్పంచ్ మద్దికుంట రాధ, నాయకులు కొప్పురపు సిద్ధారెడ్డి, ఆంజనేయులు, సాగర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# 99 డిజిటల్ టీవీ ఛానల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర వేదం మహబూబాబాద్ జిల్లా,కురవి మండలం:-జనవరి 10.**

99 డిజిటల్ టీవీ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 99 డిజిటల్ టీవీ ఛానల్ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతోందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతాయుతంగా, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కురవి మాజీ సర్పంచ్ బానోత్ తుకారాం నాయక్ , కురవి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దైద భద్రయ్య, బాధే వీరభద్రం, అవిరే సంధ్య దామోదర్, సుదనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాండ్ల సతీష్, మాజీ ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్, కురవి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అవిరే శోభ, సీనియర్ నాయకులు దైద వీరయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదర్శ ఉపాధ్యాయిని తిరునగరి స్వాతికి ఘన సన్మానం




**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు రెవెన్యూ డివిజన్:-జనవరి 10.**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో నిన్న రాత్రి పదోన్నతి పొందిన పలు ఉ పాధ్యాయినీ, ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ సొసైటీ పక్షాన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు ఆ ఉపాధ్యాయ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్, కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డితో పాటు టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు ఉపేందర్ రెడ్డి టిపిటిఎఫ్ కోపరేటివ్ సొసైటీ బాధ్యులు ఉప్పలయ్య, ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్ తో పాటు మండల శాఖ అధ్యక్షులు జనార్దన్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయుడు సమాజ హితవరి,బత్తుల ఐలయ్య.

**– టిపిటిఎఫ్ అధికారికమాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు సూరం ఉపేందర్ రెడ్డి**



**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా ,తొర్రూరు రెవెన్యూ డివిజన్:-జనవరి 10.**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కీ.శే.బత్తుల ఐలయ్య సంతాప సభలో టిపిటిఎఫ్ అధికారిక మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు సూరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ,సుమారు నాలుగు దశాబ్దాల కాలం పాటు విద్యాసేవలో విద్యార్థుల ఉన్నతికై శ్రమించిన ఆదర్శ ఉపాధ్యాయులు బత్తుల ఐలయ్య అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సంతాపసభలో మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్దన్ మరియు ఫెడరేషన్ సీనియర్ ప్రతినిధులు జెల్లా లక్ష్మి నారాయణ,వెంకట నారాయణ,కొయ్యడ కుమార స్వామి,బ్రహ్మానంద రెడ్డి, తన్నీరు అశోక్ కుమార్,యాక స్వామి,జె. వి రామ్,దొనికెన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ ఎకార్స్ అక్షయ సి.ఎస్.ఏ షాద్ నగర్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**అక్షర వేదం/ హైదరాబాద్ షాద్ నగర్:-జనవరి 10.**

హైదరాబాద్ సమీపంలోని షాద్ నగర్ లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా శనివారం రోజున ఇన్ ఎకార్స్, అక్షయ సియస్ఏ షాద్ నగర్,ఆధ్వర్యంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందగట్ల శ్రీనివాసరావు ప్రత్యక్ష పర్యవేక్షణలో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా.. సహజ సిద్ధంగా వుండే పల్లె అందాలను కనుల ముందు దించారు.అంటే,వేష,భాష,తెలుగు వంటకాలు తదితర విషయాలపై మరోసారి ఈ తరం వారికి గుర్తుతెచ్చేలా సాంప్రదాయ వంటకాలు (ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్నం భోజనం మరియు సాయంత్రం అల్పాహారం వరకు వరకు) అలాగే వ్యవసాయ పర్యటన,ఎద్దుల బండి,ట్రాక్టర్ సవారీ,రైతు మార్కెట్,హరిదాసు కీర్తనలు,గంగిరెద్దు ప్రదర్శనలు,గోరింటాకు అలంకరణలు,గాలిపటాలు ఎగిరివేయటాలు తదితర ప్రత్యేక ఆకర్షణలెన్నో రూపొందిశీచారు.అదే విధంగా అక్కడి పరిసరాలశీతా,ముస్తాబు అయినట్టుగా ,ఆ సరిహద్దుల్లోని ఊహా చిత్రాలు,భావచిత్రాలు మనసును ఆహ్లాద పరిచేలా తీర్చిదిద్దారు.

# లక్కీఛాన్స్...

**కేవలం రూ.99/- లకే రూ.50వేల సెల్ పోన్....!!**




**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా కేంద్రం :-జనవరి 10.**

మహబూబాబాద్ లోని ప్రవీణ్ సెల్ వరల్డ్ వారి మెగా లక్కీ డ్రా కూపన్ షాప్ యజమాని ప్రవీణ్ నుంచి తీసుకున్న టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.., సీనియర్ జర్నలిస్ట్ భరతపురపు వీరన్న, బిఆర్ఎస్ జిల్లానాయకులు గుగులోత్ రవినాయక్...

## కాంగ్రెస్ నాయకులను కలిసిన మెట్ పల్లి ఏడవ వార్డు ఇంచార్జ్ జాకీర్



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 10:**
మెట్ పల్లి పట్టణానికి వచ్చిన జ గిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు శ్రీ నందయ్య,కోరుట్ల ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మెట్ ప ల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## దివ్యాంగుల కమిషనర్ శైలజ కి శుభాకాంక్షల ఎల్లువ తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి కమిటీ సభ్యుల తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు .



**అక్షరవేదం/హైదరాబాద్,మలక్ పేట, వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయం:-జనవరి 10.**
నేడు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు వికలాంగుల కమిషనర్ శైలజ ని కలిసి గత నెల డిసెంబర్ 23న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ వికలాంగుల దినోత్సవానికి వారిని ఆహ్వానించగ వారు రాలేక పోయారు కాబట్టి ఈ రోజు వారిని మలక్పేట్ లో వారి చాంబర్ లో కలిసి మెమోంటొను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది 1, ఈ సంవత్సరం జరగవలసిన వికలాంగుల దినోత్సవాన్ని వెంటనే నిర్వహించాలి. 2,వికలాంగులకు ఇస్తాన్న మోటరైజ్డ్ వెహికల్స్, పరికరాలు,సబ్సిడీ రుణాలు వెంటనే ఇవ్వాలని కోరడమైనది. 3,వికలాంగుల 6వేల పించను ఇంక చాలా విషయాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవాబు శ్రీనివాస్, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, కార్యదర్శి మెరుగు శివకృష్ణ,మహిళా నాయకులు కళాజ్యోతి, యశోద, ఉమారాణి,మరియు నరేష్ ఉన్నారు.

## దయచేసి ఎంత పని మీకు ఉన్నాసరే...! ఫోన్ చార్జింగ్ లో పెట్టి ఫోన్ మాట్లాడకండి...!

**ఫోన్ మాట్లాడుతూ నీళ్లు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తాగకండి...!**
**ఎందుకంటే...?**
**గత వారం ఢిల్లీలో జరిగిన ఒక సాఫ్ట్వేర్ ఇంజనీర్ అనుమానాస్పద మరణం దీనికి నిదర్శనం...!**

**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా:-జనవరి 10.**




ఇది సీ.సీ కెమెరాలో రికార్డు అయింది..!
దానిని జాగ్రత్తగా గమనించండి...
దానిని చూసి నేను కూడా ఎంతో షాక్ కు గురయ్యాను.
ఈ వీడియో చూసిన తర్వాత మీరు ఇలాంటి పని చేయరు అని నేను అనుకుంటున్నాను.
ఫ్రెండ్స్ ఫోన్ కన్నా...!
పని కన్నా...!
మన ప్రాణం మిన్న...!

## సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**అక్షర వేదం/మంథని, జనవరి 10:**
మంథనిలోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరము పాఠశాల విద్యార్థులకు,తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షురాలు కర్నె ప్రసూన,మాతృమండలి సంయోజక్ రావికంటి రేణుక,కొమురోజు హరిత,సుధా పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాంపల్లి సంధ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని వారు తెలిపారు..

# గుండెపోటుతో మహిళ మృతి

**-ఆమె నేత్రాలను దానం చేసిన కుటుంబం**
**-ఇద్దరు అంధులకు వెలుగులు**



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి10**
గుండెపోటుతో ఓ మహిళ అకాలంగా మృతి చెందినా.. ఆమె కుటుంబం తీసుకున్న గొప్ప నిర్ణయంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నిండాయి. విషాదంలోనూ మానవత్వాన్ని చాటిన ఈ ఘటన గోదావరిఖని సంజయ్‌నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. గోదావరిఖని సంజయ్‌నగర్‌కు చెందిన రామంచ సంధ్యారాణి (34) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన సంధ్యారాణి ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సింగరేణి సంస్థలోని ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్ గా ఆమె భర్త తిరుపతి పనిచేస్తున్నాడు. భార్యను కోల్పోయిన దుఃఖంలో ఉన్న తిరుపతికి, సంధ్యారాణి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేవస్ వాసు అవగాహన కల్పించారు. సమాజ హితం కోసం తన భార్య చూపు మరొకరిలో సజీవంగా నిలవాలని భావించిన తిరుపతి, కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానానికి ముందుకు వచ్చాడు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సంధ్యారాణి కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. నేత్రదానానికి అంగీకరించి ఆదర్శంగా నిలిచిన తిరుపతి, కుటుంబ సభ్యులు, బంధువులను రామగుండం, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, సానా రామకృష్ణారెడ్డి, ఎన్.శంకర్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేష్, భీష్మాచారి, అనంతరాములు, కవిత, తాడబోయిన రాములు తదితరులు అభినందించారు.

## రామగుండంలో అభివృద్ధి కాదు అన్ని కూల్చివేతలే..? దౌర్జన్య పాలన పోవాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి..

**- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి 'కర్రు కాల్చి..వాత పెట్టాలి'... వ్యాల్ల హరీష్ రెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు**



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి10**
గత రెండేళ్ల కాలంలో రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని స్థానిక ఎమ్మెల్యే దౌర్జన్య పాలన కొనసాగిస్తూ కూల్చివేతలు పాలన సాగిస్తున్నారని వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడారు. గత రెండేళ్లలో అక్రమంగా కూల్చివేతలు దౌర్జన్య పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై విమర్శలు చేశారు. ఇక్కడ మాస్టర్ ప్లాన్ ఉండదు ప్రజాభిప్రాయ సేకరణ అసలే ఉండదు. అర్ధరాత్రి బుల్డోజర్లు ఇండ్ల పైకి వచ్చి అక్రమంగా కూల్చివేతలు మాత్రం చేస్తారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేయడం.. దేశంలో ఎక్కడ లేని విధంగా 46 మైసమ్మ గుళ్ళు కూల్చి తీవ్ర పాపం మూటగట్టుకున్నారని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ప్రశ్నిస్తే సొంత నిధులు 20 కోట్ల రూపాయలతో హనుమాన్ గుడి కట్టిస్తున్నామని ప్రగల్బాలు వల్లిస్తారు. తన వ్యక్తులతో ప్రశ్నించిన వారిపై దూషిస్తారు. ఇదేనా ప్రజా పాలన అంటూ హరీష్ రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ వారు చెప్పిందే తడవుగా కూల్చివేతలు చేస్తున్నారని ప్రజలకు వివరణ ఇచ్చేందుకు సంబంధిత అధికారులకు మొఖం లేదన్నారు. గత రెండేళ్లుగా కూల్చివేతలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్న అధికారులు మాత్రం నోరు మెదపడం లేదన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఉసురు పోసుకుంటుంది...!**
ఎన్నికలలో సింగరేణి కార్మికులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు అమలుపరచడం లేదని సొంతింటి కల నెరవేరుస్తానని ఇంతవరకు పట్టించుకోవడంలేదని మారుపేర్ల సమస్యలు పరిష్కరించక పోవడం, కారుణ్య నియామకపు డిపెండెంట్ మెడికల్ బోర్డు నిర్వహణ విషయాలపై ఎమ్మెల్యే నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం కార్మికుల ఉసురు తాకుతుందని పేర్కొన్నారు.

**ఎన్ టి పి సి బూడిద దందాపై...**
ఎమ్మెల్యే చేస్తున్న అక్రమ బూడిద దందాతో వందలకోట్ల దనార్ధన తీరు, స్థానిక ప్రజల ఉపాధిని కొల్లగొడుతున్న వ్యవహారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని చేస్తున్న ఎమ్మెల్యే అరాచకాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాద్, దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళనలతో ఎండగడతామని స్పష్టం చేశారు. 15వేల కోట్ల రూపాయలతో పవర్ ప్రాజెక్టులు తీసుకొస్తామని ప్రగల్బాలు చెబుతున్నారని ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారు తెలుపాలన్నారు. కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని అలా కాకుండా వేలకోట్ల రూపాయలు అంటూ ప్రచారంతో పబ్బం గడుపుకోవడం ఆక్షేపనీయమని అన్నారు. ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుకుందని రోజు సగటున ఐదు నుంచి పదిమంది గుండెపోటు, ఊపిరితిత్తులు, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారని ప్రజలను రక్షించుకునేందుకు కాలుష్య నివారణకు చేస్తున్న చర్యలు ఎమ్మెల్యే వివరించాలని పేర్కొన్నారు. రామగుండంలో రెండేళ్ల కాంగ్రెస్ కూల్చివేతల దౌర్జన్య పాలనను నిరసిస్తూ.. ఎమ్మెల్యే ఆగడాలను అంతమొందించేందుకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించి మేయర్ సీటు కైవసం చేసుకోవాలని ప్రజలు ధైర్యంగా ఎన్నికల్లో పాల్గొనాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను,మాజీ కార్పొరేటర్లు అయిత శివ,అడ్డాల గట్టయ్య, రవి నాయక్,బొబ్బిలి సతీష్,బక్కీ కిషన్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, , బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మాజీ ఎం పి టీ సి శ్రీనివాస్ మహిళ ఉద్యమకారిణి అనుముల కళావతి, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పోలాడి శ్రీనివాసరావు, అల్లి గణేష్,శ్రీ హరి,బోట్ల పోషం,రవి శంకర్,రొడ్డ సంపత్, మోబిన్,రహమాన్,అజార్, గొర్రె నర్సింగ్,గొర్రె శంకర్, అత్తరుదిన్,ఉదయ్, కొండ సురేష్,గోలి ప్రకాష్,కదర్ల శ్రీధర్, పోయిల రవి, అనిల్, అంజయ్య, షరీఫ్,యాదగిరి, చందపాషా,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోకో పోటీల్లోఅత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆశ్రమ పాఠశా ల విద్యార్థికి ఆర్థిక సహాయం

**- సర్పంచ్ పులుసే సుమలత**



**అక్షర వేదం/మహాముత్తారం, జనవరి 10:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం కనుకునూరు గ్రామానికి చెందిన, పోశెట్టి జ్యోతి రాంబాబు దంపతుల కూతురు పోశెట్టి నాగశ్రీ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల మేడిపల్లిలో 8వ తరగతి చదువుతూ ఇటీవల వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో వరంగల్ జట్టు తరపున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జతీయ స్థాయికి ఎంపికైన, నాగశ్రీ,క్రీడా పోటీల్లో ఆదివాసి గిరిజన బిడ్డ సత్తా చాటడం గర్వంగా ఉందని కనుకునూరు సర్పంచ్ పులిసే సుమలత - రాజు , ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం, నాగశ్రీ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోలం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆత్కూరి పోచయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మారబోయిన లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షురాలు పొడెం బుచ్చక్క, వార్డు మెంబర్ పోడం సరిత ప్రవీణ్, నాయకులు,రేగ విజయ్, కురుసం నరేష్, పోడెం దామోదర్, చిడం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటా...**



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి10**
అంతర్గాం మండలానికి చెందిన 31మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.31లక్షల 3 వేల 596 రూపాయల - విలువ గల చెక్కులను శనివారం గోలివాడ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంతర్గాం మండలంలో రెండు కోట్లతో, పాలకుర్తి మండలం లో రెండు కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నానని, ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.